इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This Booklet contains **20** printed pages.

# MVD18–I

परीक्षा पुस्तिका संख्या
Test Booklet No.

| LANG. CODE |
|---|
| **18** |

## प्रश्न-पत्र—I / PAPER—I
## तेलुगु भाषा परिशिष्ट / TELUGU LANGUAGE SUPPLEMENT
## भाग IV & V / PART IV & V

परीक्षा पुस्तिका संकेत
**Test Booklet Code**

**I**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ संख्या 20) पर दिए गए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page No. 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका के पृष्ठ संख्या 2 व 19 देखें।**
**For Instructions in Telugu, see Page Nos. 2 and 19 of this Booklet.**

### *परीक्षार्थियों के लिए निर्देश :*

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका का एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग—IV (भाषा—I) **या** भाग—V (भाषा—II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेजी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग—IV व भाग—V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर-पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉलपॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत I** है। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट परीक्षा पुस्तिका का संकेत, उत्तर-पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं तथा प्रत्येक 1 अंक का है :

   भाग—IV : भाषा—I (तेलुगु) (प्रश्न सं॰ 91–120)
   भाग—V : भाषा—II (तेलुगु) (प्रश्न सं॰ 121–150)
7. भाग—IV में भाषा—I के लिए 30 प्रश्न और भाग—V में भाषा—II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से सम्बन्धित प्रश्न दिए गए हैं। **यदि भाषा—I और/या भाषा—II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है/हैं, तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लें। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन-पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग—V (भाषा—II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा—I (भाग—IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ़ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर-पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

### *Instructions for Candidates :*

1. This Booklet is a Supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part—IV (Language—I) **OR** Part—V (Language—II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part—IV and Part—V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ballpoint Pen only** for writing particulars on this page/marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **I**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **Two** Parts, IV and V, consisting of **60** Objective-type Questions and each carrying 1 mark :

   Part—IV : Language—I (Telugu) (Q. Nos. 91–120)
   Part—V : Language—II (Telugu) (Q. Nos. 121–150)
7. Part—IV contains 30 questions for Language—I and Part—V contains 30 questions for Language—II. In this Test Booklet, only questions pertaining to Telugu Language have been given. **In case, the language(s) you have opted for as Language—I and/or Language—II is a language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The languages being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part—V (Language—II) in a language other than the one chosen as Language—I (Part—IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______________________
Name of the Candidate (in Capital letters)

अनुक्रमांक (अंकों में) : ______________________
Roll Number (in figures)

(शब्दों में) : ______________________
(in words)

परीक्षा-केन्द्र (बड़े अक्षरों में) : ______________________
Centre of Examination (in Capital letters)

परीक्षार्थी के हस्ताक्षर : ______________ निरीक्षक के हस्ताक्षर : ______________
Candidate's Signature Invigilator's Signature

Facsimile Signature Stamp of Centre Superintendent ______________________

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

# MVD18–I

పరీక్ష పుస్తక సంకేతం

**I**

LANG. CODE
**18**

ప్రశ్న పత్రం—I

## తెలుగు భాష సప్లిమెంట్

## భాగము IV మరియు V

మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.

ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ **19** మరియు **20**)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.

పరీక్షార్థులకు సూచనలు :

**1.** ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండింటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.

**2.** పరీక్షార్థి భాగము I, II, IIIలకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.

**3.** ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.

**4.** ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.

**5.** ఈ భాష పుస్తక సంకేతం **I.** జవాబు పత్రాలలో సైడ్–2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.

**6.** ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) 60 ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించడమైనది:

భాగం—IV : భాష—I (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)
భాగం—V : భాష—II (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)

**7.** భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.

**8.** పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.

**9.** చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.

**10.** జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి క్రమ సంఖ్య (అంకెలలో) : ______________________

(అక్షరాలలో) : ______________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) : ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of Centre Superintendent ______________________

అభ్యర్థులు తెలుగును భాష–**I** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –**IV** లోని (ప్రశ్న సంఖ్య **91–120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part–IV (Q. Nos. 91–120)**, if they have opted **TELUGU** as **Language–I** only.

# Part—IV / భాగము - IV

# Language—I / భాష - I

# Telugu / తెలుగు

అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91–120) లకు సమాధానాలు రాయాలి.

సూచనలు : ఇుచీఠిబు ఫ్రీఏహ్యఏుర్ఝూ కోీ బ్చట ఝ్గ్రిఆఉఏుర్ఝు హోజిూఏుర్ఝూ (హో జుఖ **91–105**) ఇఠీర్ఝ్చు గ్రోఠిజిర్ఝూబ్జ్ఞో :

**91.** విద్యార్థులకు వారి ఉచ్ఛారణను, అక్షర క్రమాన్ని మెరుగుపరచుకోవడానికి జరిపే బోధన వలన వారు

(1) అభ్యాస నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటారు

(2) వారి ఖచ్చితత్వాన్ని మెరుగుపరచుకుంటారు

(3) ధారాళంగా మాట్లాడే క్రమాన్ని అభివృద్ధి చేసుకుంటారు

(4) సృజనాత్మకతను పెంపొందించుకుంటారు

**92.** భాషా తరగతిలో నిర్మాణాత్మకత వలన

(1) విద్యార్థులు విభిన్న నమూనాలను అధ్యయనం చేస్తారు మరియు నిర్దిష్టమైన పరిష్కారాన్ని చేరుకుంటారు.

(2) వివిధ మాధ్యమాలను వినియోగించుకొని, తమ స్వంత సిద్ధాంతాలను రూపొందించుకోవడానికి, విద్యార్థులకు ఉపాధ్యాయులు అవకాశం ఇస్తారు.

(3) తమ స్వంత అవగాహన మరియు ప్రపంచ పరిజ్ఞానాన్ని అనుభవం మరియు భాషా నైపుణ్యాలలో గల అనుభవాలను ప్రతిబింబింప జేస్తారు.

(4) విద్యార్థులు తమకు కావలసిన అభ్యాస సాధనాలను తయారు చేసుకుంటారు. దానిలో అనుభవాన్ని గడిస్తారు.

**93.** భారతదేశంలో ప్రాంతీయ భాషాభివృద్ధి చేయడంలో క్రింది వానిలో ఏది ఒక సవాలుగా పరిగణింపబడుతుంది?

(1) ప్రజలకు దాని గురించి తెలియక పోవడం

(2) సౌకర్యాలు లేకపోవడం

(3) అస్పష్టమైన అవగాహన

(4) అనువాదంలో కలిగే క్లిష్టత

**94.** భాషా సముపార్జన అనేది

(1) అవసరమైన పదజాలాన్ని ఉపయోగించగలగడం

(2) పిల్లలు తమ మాతృభాషను నేర్చుకునే వాతావరణాన్ని ప్రేరేపించడంలో ఒక సాంకేతికత

(3) వ్యాకరణ విశ్లేషణ మరియు అవగాహనకు, ఒక క్రమమైన మార్గం

(4) మానవుని మెదడుకు గల అంతర్గత సామర్థ్యం కారణంగా భాషను నేర్చుకోవడంలో ఒక పద్ధతి

**95.** దేని ద్వారా ఒక భాషా ఉపాధ్యాయుడు వ్రాత నైపుణ్యాలను కూడా బోధించగలడు?

(1) వింటూ రాయడం

(2) చక్కగా రాయమని విద్యార్థులకు అడగడం

(3) మెదడును పదునుపెట్టి ఆలోచనలను చెప్పి వాటిని తమ స్వంత పదాలలో వ్రాయమని విద్యార్థులను అడగడం

(4) వ్యాసాలను నేర్చుకోమని విద్యార్థులను అడగడం

**96.** భాషలో నైపుణ్యాన్ని దీని ద్వారా అభివృద్ధి చేయవచ్చు

(1) విద్యార్థులతో మాట్లాడటం

(2) అర్థం కాకపోయినా, విద్యార్థులను నిశ్శబ్దంగా కూర్చోమనడం

(3) వారి లోపాలను గుర్తించి, వాటిని వెనువెంటనే సరిచేయడం

(4) సమాచారాన్ని అందించడానికి భాషను ఉపయోగించడానికి అవకాశాలను కల్పించడం

**97.** భాషను బోధించడానికి కావలసిన ఒక ప్రతిభావంతమైన పాఠం, ఇక్కడ నుండి ప్రారంభం అవుతుంది

(1) నేర్చుకునే లక్ష్యాలను జాబితా చేయడం

(2) ఒక కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రేరేపించడం మరియు పునశ్చరణ

(3) పాఠంలోని సందర్భాన్ని ప్రస్తావించడం

(4) నల్లబల్లపై వ్రాయడం

**98.** నివారణ బోధన (Remedial Teaching) అనేది ఇటువంటి పని లేదా బాగుచేయు బోధన

(1) క్రమబద్ధమైన

(2) సూచనాపరమైన

(3) వ్యతిరేకాత్మకమైన

(4) సిద్ధాంతపరమైన

**99.** భాషా నైపుణ్యాలను నేర్పడం

(1) స్పష్టమైన వివరణ ద్వారా జరగాలి

(2) ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే జరగాలి

(3) సమీకృత పద్ధతిలో జరగాలి

(4) అనుకరణ ద్వారా జరగాలి

**100.** భాషను నేర్చుకోవడం అనే ప్రక్రియలో విద్యార్థులకు ఉచ్చారణ చేయడంలో ఆత్మవిశ్వాసం ఉండదు. దీనిని ఏ విధంగా అధిగమిస్తారు?

(1) తరగతిలో బిగ్గరగా చదవడం ద్వారా.

(2) పిల్లలు ఒకరితో ఒకరు మాట్లాడుకునే విధంగా ఒక నాటకం పనిగా ఇస్తారు.

(3) తప్పులను అక్కడికక్కడే సరిచేస్తారు.

(4) భాషా నిపుణుల సహాయంతో ప్రత్యేకమైన కార్యాచరణను నిర్వహిస్తారు.

**101.** ప్రశ్నాపత్రాన్ని తయారుచేసిన తరువాత, పరీక్ష లక్ష్యాలను ఉపాధ్యాయుడు తనిఖీ చేస్తారు. ఈ విషయంలో ప్రధానంగా ప్రశ్నాపత్రంలో ఈ అంశంపై దృష్టి ఉంటుంది

(1) విషయ పరిపూర్ణత

(2) ఎటువంటి ప్రశ్నలు

(3) విశ్వసనీయత

(4) నిజ నిర్ధారణ

**102.** క్రింది విషయంలో ఏర్పడిన ఇబ్బందులు చదవడంలో కలిగే ఇబ్బందులకు ఒక చిహ్నం కాదు

(1) అక్షరం మరియు పదాన్ని గుర్తించడం

(2) పద ఉచ్చారణలో నిలకడ

(3) చదవడంలో వేగ పరిమి

(4) ఆలోచనలను, పదాలను అర్థం చేసుకోవడం

**103.** క్రింది ప్రకటనలో ఏది భాషాస్వరూపం విషయంలో నిజం కాదు?

(1) ప్రతి భాషకు దాని సొంత నిర్మాణం ఉంటుంది.

(2) భాషకు సంస్కృతి, నాగరికతలతో సంబంధముంటుంది.

(3) భాష సులభతరం నుండి క్లిష్టమైన దశకు చేరుతుంది.

(4) భాష సమన్వయాత్మకత నుండి విశ్లేషణాత్మకతకు వెళుతుంది.

**104.** క్రింది వానిలో తరగతిగది సాధనలలో ఏ విషయం మౌఖిక భాషాభివృద్ధిని కల్పిస్తుంది?

(1) ఉపాధ్యాయునితో బాటు పాఠ్యపుస్తకంలో గల కథను విద్యార్థులందరు బిగ్గరగా చదవడం

(2) సరియైన ఉచ్చారణతో పదాలను వంత పలకడం

(3) వైయక్తికంగా గుర్తు తెచ్చుకోవడం, పద్యాలు పాడడం లేదా ప్రతి విద్యార్థి పద్యాలను గుర్తు తెచ్చుకొని పద్యపఠనం చేయడం

(4) ఇష్టమైన కథలను నాటకాలుగా ప్రదర్శించి వాటిలో పాత్రలను పోషించడం

**105.** వేగవంతమైన పఠనం వలన ప్రయోజనం

(1) ఆసక్తిని పెంపొందించుటకు

(2) ప్రత్యేక వివరాలు తెలుసుకొనడానికి

(3) విస్తారమైన పఠనం కోసం

(4) సమాచారాన్ని పొందడం కోసం

సూచనలు : ఈ క్రింద ఇవ్వబడిన అంశాన్ని చదివి **106** నుంచి **114** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి :

19వ శతాబ్దంలో ముగ్గురు సాహితీవేత్తలు జన్మించారు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు, గురజాడ అప్పారావుగారు, గిడుగు రామమూర్తి పంతులుగారు. ఈ ముగ్గురు మూడు రకాల అభ్యుదయ భావాలు కలిగి, వాటిని అమలు పరచడానికి నిర్విరామంగా కృషి చేశారు. వీరేశలింగం పంతులుగారు సంఘ సంస్కర్త, నవీన యుగ సాహితీ నిర్మాత, ప్రజాహిత సంస్థ నిర్మాత. వీరేశలింగం పంతులుగారు సమాజంలో మౌలికమ్మైన మార్పులు తేవడానికి కృషి చేశారు. ఆ ఆశయ సాధనకై సాంఘిక కృషి చేసినవారు గిడుగు రామమూర్తి పంతులుగారు.

గిడుగు 1863 సంవత్సరం ఆగష్టు 29వ తేదీన జన్మించారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. గిడుగు వేంకటరామమూర్తిగారి పేరు వినగానే గుర్తుకు వచ్చేవి తెలుగు వ్యావహారిక భాషోద్యమం. సవర భాషా సంస్కృతులపై విశేషమ్మైన కృషి చేశారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమ స్ఫూర్తిని కలిగించినవారు, తొలి తెలుగు భాషా శాస్త్రవేత్త గిడుగువారు.

1910లో గురజాడ దిద్దుబాటుతో కథా సాహిత్యం ప్రారంభమ్మైంది. అదే విధంగా 1910లో తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి పునాది వేయబడింది. అప్పటి గ్రాంథిక భాషాభిమానులు, వ్యవహారిక భాషోద్యమాన్ని వ్యతిరేకించేవారు, సనాతన సంప్రదాయవాదులు సంఘ సంస్కరణోద్యమాన్ని ఏ విధంగా వ్యతిరేకించేవారో గ్రాంథిక భాషాభిమానులు కూడ అంతే వ్యతిరేకతను కనబర్చారు. ప్రజలను విద్యావంతులను చేయడానికి వారిలో సామాజిక బాధ్యతలను ఉద్బోధం చేయడానికి వాడుక భాష అత్యంత సహకారి అవుతుందని గిడుగువారు వాదించారు. ఈ సిద్ధాంతాన్ని ఆయన గట్టిగా బలపరిచారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులు చదువుకునే పాఠ్యాంశాలలో సైతం వాడుక భాష ఉండాలని ఆనాటి విద్యాశాఖ కూడ అభిప్రాయపడింది.

1910లో ప్రారంభమ్మైన వ్యావహారిక భాషోద్యమం 1919 నాటికి సాఫల్యమ్మైంది. 1919 సం.లో గిడుగువారి ఉద్యమాన్ని ఆనాటి కృష్ణా పత్రిక, ఆంధ్ర పత్రికలు సమర్థించాయి. సంపాదకీయాలు రాశాయి. 1922 నాటికి మాలపల్లి నవల వాడుక భాషలో వెలువడింది. ఆ తరువాత వెలువడిన అనేక పత్రికలలో ''తెలుగు పత్రిక'' ఒకటి. ఈ పత్రిక వ్యావహారిక భాషోద్యమానికి విశేషమ్మైన స్ఫూర్తిని తెచ్చింది.

భాషా తత్వ వివేచనను శాస్త్రీయంగా నిర్వహించిన తొలి తెలుగు పత్రిక. ఈ పత్రిక వెలువడే నాటికి గిడుగువారు పర్లాకిమిడిలో ఉన్నారు. ఆ మూరు మూల ప్రాంతం నుండి ఈ పత్రికను నిర్వహించడం చాలా కష్టతరమయ్యేది. ఈ పత్రికలో రాజశేఖరుడి కావ్య మీమాంసలోని సూక్తికి గిడుగు పతాక విలువనిస్తూ సూక్తి వాక్యంగా ప్రచురించేవారు. సంస్కృతం గొప్ప భాషే. అందులో ఎటువంటి సందేహం లేదు. అయితే ప్రాకృతానికున్న సౌందర్యం, లాలిత్యం, సంస్కృత భాషకెక్కడిది? ప్రాకృతమే మాకు ఇష్టం అని ఆ సూక్తి వాక్యానికి భావం.

కేవలం భాషా శాస్త్రీయమ్మైన విషయాలే కాకుండా గిడుగువారు తంజావూరు నుండి ఛత్రపురం వరకు తిరిగి సేకరించిన సమస్త వ్యావహారికోద్యమానికి సంబంధించి సమాచారాన్ని ఈ పత్రికలో ప్రచురించాలనే ధ్యేయంతో ఈ పత్రికను స్థాపించినట్లు తెలుస్తుంది.

**106.** గిడుగు రామమూర్తి పంతులు ఏ సంవత్సరంలో జన్మించారు?

(1) 1863

(2) 1879

(3) 1910

(4) 1922

**107.** ప్రజాహిత సంస్థ నిర్మాత ఎవరు?

(1) కందుకూరి వీరేశలింగం పంతులు

(2) గిడుగు వెంకట రామమూర్తి పంతులు

(3) గురజాడ వెంకట అప్పారావు

(4) పైవారు ఎవరూ కాదు

**108.** వ్యవహారిక భాషోద్యమం ఎప్పుడు మొదలైంది?

(1) 1922

(2) 1910

(3) 2001

(4) 2003

**109.** "దిద్దుబాటు" కథాసాహిత్యం ఎవరు రాశారు?

(1) గురజాడ అప్పారావు

(2) కందుకూరి వీరేశలింగం పంతులు

(3) గిడుగు రామమూర్తి పంతులు

(4) పై వారందరు

**110.** వాడుక భాషలో వచ్చిన మొదటి నవల

(1) పంచమం

(2) మాలపల్లి

(3) రాజశేఖర చరిత్ర

(4) పైవన్నియు

**111.** 19వ శతాబ్దపు వ్యవహారిక భాషోద్యమానికి స్ఫూర్తి తెచ్చిన పత్రిక

(1) తెలుగు పత్రిక

(2) ఆంధ్ర పత్రిక

(3) కృష్ణా పత్రిక

(4) పైవన్నియు

**112.** ఈ క్రింది సంవత్సరంలో గిడుగు రామమూర్తి పంతులు మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు

(1) 1910

(2) 1922

(3) 1909

(4) 1879

**113.** ఈ క్రింది వారిలో తెలుగు వ్యావహారిక భాషోద్యమాన్ని చేసినది ఎవరు?

(1) కందుకూరి విరేశలింగం పంతులు

(2) గిడుగు రామమూర్తి పంతులు

(3) గురజాడ అప్పారావు

(4) భద్రిరాజు కృష్ణమూర్తి

**114.** కథాసాహిత్యం ఏ సంవత్సరంలో మొదలైంది?

(1) 1910

(2) 1919

(3) 1922

(4) 1863

సూచన : ఈ క్రింద ఇవ్వబడిన కవితని చదివి ఇవ్వబడిన ప్రశ్నల **(115–120)** సరియైన సమాధానాలు రాయండి :

'ఉద్ధత భక్తవృద్ధ వినుతోత్తమ సిద్ధ పరీత జంగమ
శ్రద్ధ సతాత్మశుద్ధ గణరాజి సమృద్ధ విముక్తపాశ స
న్నద్ధ మహాప్రసిద్ధ యగుణత్రయబద్ధ శరణ్యమయ్య భా
స్వద్ధత చిత్రబద్ధ బసవా బసవా బసవా వృషాధిపా'

**115.** 'వినుతోత్తమ' అనే పదములోని సంధి ఏది?

(1) సవర్ణదీర్ఘ సంధి

(2) ఉకార సంధి

(3) గుణ సంధి

(4) అకార సంధి

**116.** పై పద్యంలో అలంకారమేది?

(1) ముక్తపదగ్రస్తము

(2) అంత్యప్రాస

(3) రూపకాలంకార

(4) ఉపమాలంకార

**117.** ఈ పద్యాన్ని ఎవరు రాశారు?

(1) పాల్కురి సోమనాథుడు

(2) నన్నెచోడుడు

(3) కేతన

(4) పెద్దన

**118.** 'సతాత్మ' అనే పదాన్ని విడదీయండి:

(1) సత్ + ఆత్మ

(2) సత + ఆత్మ

(3) స + తాత్మ

(4) సతా + ఆత్మ

**119.** 'వియుక్త' అంటే అర్థం

(1) విడువబడిన

(2) మోక్షము

(3) గౌరవం

(4) బంధింపబడిన

**120.** పై పద్యం ఏ కావ్యంలోనిది?

(1) చతుర్వేదసారము

(2) వృషాధిప శతకము

(3) బసవోదాహరణము

(4) రుద్రభాష్యం

అభ్యర్థులు తెలుగును భాష–**II** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –**V** లోని (ప్రశ్న సంఖ్య **121–150** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part–V (Q. Nos. 121–150)**, if they have opted **TELUGU** as **Language–II** only.

# Part—V / భాగము – V

# Language—II / భాష – II

# Telugu / తెలుగు

అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని ప్రశ్న సంఖ్య **121–150** లకు సమాధానాలు రాయాలి.

సూచనలు : ఇఛీఠీబు ఫ్రీఏహ్యఏరుఝా ఊో ఒ్చట ఝ గ్రీఆఉఏరుఝ హోజీూఏరుఝా (హో జుఖి **121–135**) ఇఠీరుఝ్చ గ్రోఠీజిరుఝాబ్జ్నా :

**121.** ఒక ప్రాథమిక పాఠశాల విద్యార్థిలో వినికిడి, మాట్లాడే నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు క్రింది వానిలో ఏది అత్యంత ఉపయోగకరం?

(1) కథ చెప్పడం, వింటూ రాయడం

(2) పద్య పఠనం, భాషా ప్రయోగశాల

(3) పాత్రలు పోషించడం, సమాచార పఠనం

(4) నాటకంలో పాత్రలు పోషించడం, పరస్పరం చర్చించుకోవడం

**122.** భాషలో నివారణ బోధన లేదా బాగుచేయు బోధన లక్ష్యం

(1) విద్యార్థుల తొలి తప్పులలో మెరుగుదల

(2) జ్ఞాన సంబంధమైన తప్పులలో మెరుగుదల

(3) విద్యార్థులలో స్వీయ విశ్వాసాన్ని పెంపొందించడం

(4) పైవన్నీ

**123.** భాషపై సాధారణ అవగాహనను విశ్లేషించడానికి ఏ రకమైన ప్రశ్నలు సరియైనవి?

(1) లఘు సమాధానం

(2) అలఘు సమాధానం

(3) వ్యాసరూపం

(4) బహుళ ఐచ్చిక రూపం

**124.** భాషను నేర్చుకునే అంతర్గత సామర్థ్యంతో పిల్లలు జన్మిస్తారు. ఇది ఎవరు చెప్పారు?

(1) జీన్ పియాజెట్ (Jean Piaget)

(2) చోమ్‌స్కి (Chowmsky)

(3) వైగోస్కి (Vygosky)

(4) పావ్‌లావ్ (Pavlov)

**125.** హిందీ మాట్లాడే ప్రాంతం నుండి మీ ప్రాంతానికి ఒక బాలిక వచ్చింది. మీ భాషను మాట్లాడేటప్పుడు ఆమె తప్పులు చేస్తుంది. ఒక ఉపాధ్యాయునిగా క్రింది వానిలో ఏ ప్రకటనను సరియైన ప్రకటనగా పరిగణిస్తారు?

(1) ఆమె చేస్తున్న తప్పులను మరల, మరల గుర్తు చేయాలి.

(2) ఆమెకు భాషను ఉపయోగించడానికి ఎక్కువ కాలావకాశాలు ఇవ్వొచ్చు.

(3) ప్రతిరోజూ అర్థగంట సేపు కొత్త భాషలో మాట్లాడడం సాధన చేయమని ఆమెను అడగవచ్చు.

(4) కొత్త భాషా ప్రయోగంలో ఆమె తన మాతృభాషా ప్రభావాన్ని నెరపకూడదు.

**126.** క్రింది లక్ష్యాలలో దేనిని సాధించడానికి భాషను నేర్చుకోవలసిన అవసరం లేదు?

(1) జీవితంలోని వివిధ దశలను తెలుసుకోవడం

(2) భాషా గ్రహణ శక్తిని నేర్చుకోవడం

(3) అంతర్గత అభిప్రాయాన్ని చెప్పడం, వినడం

(4) జీవితంలో వివిధ అవసరాలను నెరవేర్చుకోవడం

**127.** భాషా విషయంలో క్రింది వానిలో ఏది వ్యాసరూప పరీక్షల ప్రయోజనం?

(1) భాషను వ్రాసేటప్పుడు పిల్లల ఆలోచన, నిర్వహణ సామర్థ్యాన్ని మూల్యాంకనం చేయడానికి ఉపయోగపడుతుంది.

(2) పరీక్షల కొరకు, కొన్ని ప్రశ్నలను నేర్చుకోడానికి ఉపయోగపడుతుంది.

(3) విద్యార్థులు కొన్ని ప్రశ్నలను ప్రయత్నించడం ద్వారా నేర్చుకునే సమయాన్ని ఆదా చేసుకుంటారు.

(4) ఇది మొత్తం పాఠ్యాంశాలను పూర్తి చేయడానికి సహాయపడుతుంది.

**128.** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, వ్రాతనైపుణ్యం సాధనకోసం ఇది అవసరం

(1) ఆలోచనలలో వాస్తవికత

(2) ప్రతీకాత్మక భాషను ఉపయోగించడం

(3) సరియైన పదజాల ప్రయోగం

(4) చక్కని చేతివ్రాత

**129.** భాషలో నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం ఏది నొక్కి చెప్పాలి?

(1) సరియైన పదజాలం

(2) ప్రణాళిక పని (Project work)

(3) సరియైన ఉచ్చారణ

(4) వివిధ సందర్భాలలో భాషను ఉపయోగించుకొనే సామర్థ్యం

**130.** బహుళ భాషా విధానం

(1) భాషా బోధనలో ఆటంకం

(2) భాషా వనరులకు ప్రమాదం

(3) భాషను నేర్చుకోవడంలో ఒక ముఖ్యమైన వనరు

(4) భాషను నేర్చుకోవడంలో సమస్య సృష్టిస్తుంది

**131.** భాషకు గల ప్రాథమిక రూపం

(1) సంకేతభాష

(2) వ్యాకరణం

(3) వ్రాయన (Written) భాష

(4) మౌఖిక భాష

**132.** ప్రాథమిక స్థాయిలో బోధించే కథలు, పద్యాలలో ఏ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యమైనదిగా మీరు పరిగణిస్తారు?

(1) అవి విలువ ఆధారితంగా ఉండాలి.

(2) పద్యాలు, కథలలో పదజాలం గొప్పగా ఉండాలి.

(3) ముఖ్యమైన అనేక పేర్లను, సందర్భాలను పునరావృతం చేయడం.

(4) ముఖ్యమైన రచయితల పద్యాలు, కథలు.

**133.** భాషలో వ్యాకరణాన్ని బోధించడం, దీనిని మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది

(1) ఖచ్చితత్వం

(2) పటిమ

(3) సంఖ్యాజ్ఞానం

(4) అక్షరాస్యత

**134.** రచనలు చేయడానికి జరిపే సంప్రదాయంలో ఇది ఉంటుంది

(1) కథాత్మక ఆలోచనలు

(2) ఊహాత్మక

(3) సరియైన విరామం

(4) మంచి పదజాలం

**135.** భాషలో మూల్యాంకనలో ప్రధాన లక్ష్యం

(1) అభ్యాసకులలో లోపాలు గుర్తించడం

(2) విద్యార్థుల ప్రదర్శనను పరిశీలించి ఉన్నత స్థాయికి పంపించడం

(3) విద్యార్థులు సాధించిన విజయాలను నిర్ధారించడం

(4) నేర్చుకోవడంలో అంతరాలను విశ్లేషించడానికి, పరిష్కరించడానికి

సూచనలు : ఈ క్రింద ఇవ్వబడిన అంశాన్ని చదివి **136** నుంచి **143** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి :

వ్యవసాయాన్ని వృద్ధి పొందించే దృష్టితో కాకతీయ రాజులు ప్రత్యేక సందర్భాలలో గ్రామాలను ఆ గ్రామస్థులకే పన్నులేకుండా ఇచ్చేసేవారు. గండికోట మురికినాడుల పాలకుడయిన గొంకయరెడ్డి గండికోట గ్రామాన్ని గ్రామస్థులకు పన్ను తీసేసి ఇచ్చాడు.

పండే పంటల్ని బట్టి భూములు మెట్టపల్లములుగా విభజింపబడేవి. చెరువులు, నూతులు, కాలువల క్రింద నీటి సాగు అయేవి పల్లపు భూములు. ధాన్యం చెరకు మొదలైనవి ఆ భూములలో పండుతాయి. ఎత్తున ఉండి వర్షాధారంగా పండే భూములను వెలిచేను, వెలిపొలము అంటారు. వీనినే ఇప్పుడు మెట్ట భూములంటున్నారు. పత్తి, నువ్వులు, పప్పుధాన్యాలు మొదలైన పంటలు ఈ భూములలో వేస్తారు. ఆకు తోటలు, పోక తోటలు, కొబ్బరి తోటలు మొదలైన వానికి నీరుండాలి. ఒక పుట్టి ధాన్యం విత్తవలసిన భూమిని యెరకలయితే "పుట్టి" అనే 'ఖండిక' పిలిచేవారు. వరిసాగు భూమి అయితే "మార్తూరు" అనేవారు.

ఆరవ విక్రమాదిత్యుని సామంతుడైన బేతరాజు చెరువు నీరు ఇచ్చినందుకు నీటి పన్నును నిర్ధారణ చేసినట్లు పశ్చిమ చాళుక్యుల కాజీపేటె శాసనం బట్టి తెలుస్తుంది. దీనిప్రకారం ఒకరికి ఒక కండుగ ధాన్యంకొలత ఇవ్వాలి. నీరుతోడు యంత్రానికి పదికలుగలు ఇవ్వాలి.

వ్యవసాయంలో వచ్చిన ఈ పెరుగుదలలో భాగంగా యలమంచిలి రాజయిన మూడవ ఉపేంద్రుని ఆస్థానకవి వ్యవసాయ శాస్త్రం రాశాడు. ఇది పద్యాలలో ఉంది. దీనిలో వ్యవసాయదారునికి వర్షాలు, వాని ప్రాముఖ్యం, వేర్వేరు తరహాల భూముల సాగులో వాని ఉపయోగం, వివిధ ఋతువులలో వేయవలసిన పంటలు, వాని పోషణ పద్ధతులు మొదలైన వానిని గురించి సూచనలున్నాయి.

13వ శతాబ్దం ప్రథమార్ధంలో యాదవ సింగన కాలంనాటి అనంతపురం జిల్లాలో వ్యవసాయదారుల సంఘం గురించిన సమాచారం 3 రాతిపలకల్ని బట్టి తెలుస్తుంది. ఆ సంఘం పేరు

"చిత్రమేలి" (మేలి–నాగలి) ఇది స్థానిక రైతులు ఏర్పరుచుకొన్న సంఘం. అనంతపురం జిల్లాల్లో వర్షపాతం బహు తక్కువ. అనావృష్టి. కరువులు అధికం. వీటిని తట్టుకొని నిలబడేటందుకు రైతులు కొన్ని ప్రదేశాలలో సమిష్టిగా పనిచేసే పద్ధతులు రూపొందించుకొని ఉండొచ్చు. ఈ "చిత్రమేలి" అటువంటి వానిలో ఒకటయి ఉండవచ్చు.

వ్యవసాయం విస్తరించి అనేక రకాల పంటలు పుష్కలంగా ఉండడాన్ని వస్తువుగా తీసుకొని సంస్కృతంలో వ్రాసిన నిరోష్ఠ్యకావ్యం ఒక హనుమకొండ శాసనాలలో లభించింది. రెండవ ప్రతాపరుద్రుని (1291-1323) కాలం నాటి ఆరవ నరసింహుడు దీనిని వ్రాసినట్లు కొన్ని ఆధారాలను బట్టి తెలుస్తుంది.

మణులతో నిండిన మేరు పర్వతపు సానువులను తలపింప చేస్తూ బంగారు రంగులీను శాలిపొలాలతో ఆంధ్రప్రదేశం నిండి ఉన్నదంటూ ఈ నిరోష్ఠ్యకావ్యం ప్రారంభమవుతుంది. ఫ్రయర్ జోర్డానెస్ (1323-1330) తన "వండర్స్ ఆఫ్ ది ఈస్ట్"లో తెలుగుదేశం గురించి ఇలా వ్రాశారు "తిల్లింగ్ రాజ్యంలో ధాన్యం, చక్కెర, మైనం, తేనె పప్పులు, గుడ్లు గొర్రెలు, గేదెలు, పాలు, వెన్న, అనేక రకాల నూనెలు, ఎన్నో రుచికరమైన పండ్లు ఇండీస్‌లో మరెక్కడా లేనంతగా ఉన్నాయి".

ఆనాటి శిక్షా స్మృతిని గమనిస్తే రాజులూ, వారి సామంతులూ వ్యవసాయానికిచ్చిన ప్రాముఖ్యం అర్థం అవుతుంది. "మితాక్షరి"ని "విజ్ఞానేశ్వరం" పేరుతో కేతన తెలుగులోకి అనువదించడం వ్యవసాయానికి చెరుపుకలిగిస్తే విధించే శిక్షలను దానిలో పేర్కొన్నాడు. బుద్ధిపూర్వకంగా మరొకరి పొలంలోకి గేదెను తోలితే నాలుగోవంతు, ఆవును తోలితే ఎనిమిదోవంతు, మేకను తోలితే పదహారోవంతు జరిమానా వెయ్యాలంటుంది. "మితాక్షరి" చేలచుట్టూ ఎత్తుగా, ఒత్తుగా కోరడి మొక్కలు పాతమని విధిస్తూ, ఆ కోరడిని దాటి వచ్చిన పశువుల్నే దొర్పిన పెట్టమంటుంది. భూమి యజమానికి పాలేర్లకూ మధ్య నియమ నిబంధనలను అతిక్రమించడాన్ని శిక్షార్హంగా ఈ గ్రంథం పేర్కొంటుంది. ఏడాది మధ్యలో పాలేరు పనిమానేస్తే తీసుకున్న బజానాను తిరిగి ఇచ్చేయాలి. యాజమాని మధ్యలో మానిపించేస్తే చేసిన రోజులకి జీతం ఇచ్చేయాలి. చేసుకి ఇంటికి, ఊరుకి, గాదెలకు, గోభూమికి నిప్పు పెట్టినవారిని చంపెయ్యాలని ఈ గ్రంథం చెబుతుంది.

**136.** అనంతపురం జిల్లాలోని వ్యవసాయదారుల సంఘం ఏది?

(1) చిత్రమేలి

(2) వ్యవసాయ సంఘం

(3) గ్రామజీవన్

(4) సర్వదేశీయ సహస్రతెలికి

**137.** ఆరవ నరసింహుడు రాసిన కావ్యం

(1) విజ్ఞానేశ్వరం

(2) మితాక్షరి

(3) నిరోష్ఠ్య కావ్యం

(4) దశకుమార చరిత్ర

**138.** ''వండర్స్ ఆఫ్ ది ఈస్ట్''లో తెలుగుదేశం గురించి ప్రస్తావించినదెవరు?

(1) సి.పి. బ్రౌన్

(2) కేతన

(3) ఫ్రయర్ జోర్డానెస్

(4) ఆర్.ఎస్. చాగ్స్

**139.** ''మితాక్షరి''ని కేతన ఏ పేరుతో తెలుగులోకి అనువదించాడు?

(1) విజ్ఞానేశ్వరం

(2) విజ్ఞాన సర్వస్వం

(3) విజ్ఞాన భారతి

(4) జానపద సంస్కృతి

**140.** వరిసాగు చేసే భూమిని ఏమంటారు?

(1) మెట్టభూమి

(2) మార్తూరు

(3) మాగాణి

(4) చెలక

**141.** గండికోట గ్రామాన్ని పన్ను తీసేసి గ్రామస్థులకు ఇచ్చినవాడు

(1) గొంకయరెడ్డి

(2) కేశవరెడ్డి

(3) శంకరరెడ్డి

(4) ఎవరు కాదు

**142.** ఎత్తున ఉండి పండే భూములను ఏమంటారు?

(1) వెలిచేను, వెలిపొలము అంటారు

(2) దశబంద ఈనాము

(3) బంజరుభూమి

(4) మెట్టభూమి

**143.** ఆరవ విక్రమాదిత్యుని సామంతరాజు ఎవరు?

(1) నరసింహరాయలు

(2) బేతరాజు

(3) ప్రతాపరుద్రుడు

(4) గొంకయరెడ్డి

సూచనలు : ఇఛీఠీబు ఫ్రీఏశ్రుఏరఝూ ఖో ఒచట ఘగ్రీఆఉఏరఝు హోజిాఏరఝూ (హో జుు **144–150**) ఇఠీరఝ్చు గ్రోఠిజిరఝూజ్ఞో :

**144.** మానవుడు భాషను ఉచ్ఛరించేటప్పుడు ముఖయంత్రంలోని అవయవాల కదలికలు ఏ విధంగా ఉంటాయని పరిశీలించే ధ్వనిశాస్త్ర శాఖను ఏమంటారు?

(1) ఉచ్చారణాత్మక ధ్వని శాస్త్రం (Articulatory Phonetics)

(2) శ్రవణాత్మక ధ్వని శాస్త్రం (Auditory Phonetics)

(3) ధ్వని శాస్త్రం (Phonetics)

(4) Logo Syllabic Script

**145.** భాషా శాస్త్రవేత్తలు లిపిని ఈ విధంగా విభజించారు

(1) పద లిపి (Logographic Script)

(2) అక్షర లిపి (Syllabic Script)

(3) ధ్వని లిపి (Alphabetic Script)

(4) పై మూడు

**146.** సి. నారాయణరెడ్డి రాసిన ఏ కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం వచ్చింది?

(1) మంటల మానవుడు

(2) విశ్వంభర

(3) మధ్యతరగతి మందహాసం

(4) గదిలో సముద్రం

**147.** ''హైకూ'' అనే ప్రక్రియను సృష్టించినదెవరు?

(1) బషో

(2) ఆచార్య ఎస్. గోపి

(3) సి. పి. బ్రౌన్

(4) అలెన్ డెండస్

**148.** 'దృష్ట లేఖన' అనగా

(1) ఉపాధ్యాయుడు పదాలను పలుకుతుంటే విద్యార్థులు రాయడం

(2) విద్యార్థులు చూచిరాత రాయడం

(3) ఉపాధ్యాయుడు బోర్డు మీద రాసేదానిని చూస్తూ ఉండడం

(4) ఉపాధ్యాయుడు బోధించిన పాఠ్యాంశాన్ని చూడకుండ రాయడం

**149.** 'ప్రశ్నోత్తర పద్ధతి' ద్వారా విద్యార్థులలో ఇది పెరుగుతుంది

(1) శ్రవణ, భాషణ, విషయగ్రహణ శక్తి

(2) పదనిధులు పెంచుకొనే శక్తి

(3) సంధి పాటిస్తూ చదివే శక్తి

(4) పద్యాన్ని గేయాన్ని తగిన ఊనికతో, తగిన విరామ చిహ్నాలతో చదివే శక్తి

**150.** 'లేఖన నైపుణ్యం' ఈ క్రింది దాని వల్ల వృద్ధి చెందుతుంది

(1) ఉక్తలేఖనం

(2) దృష్టలేఖనం

(3) స్వీయలేఖనం

(4) పైవన్నియు

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్‌లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ –2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నలుపు/నీలి బాల్–పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.

7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్–ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీన్ని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకోన్నబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.

9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.

12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితులలోనూ వేరు చేయకూడదు.

15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर-पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉलपॉइंट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर-पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर-पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाजिरी-पत्र में लिखें।
6. OMR उत्तर-पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर-पत्र दिए बिना एवं हाजिरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाजिरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर-पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अँगूठे का निशान हाजिरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर-पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर-पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ballpoint Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the Examination Hall/Room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the Examination Halls/Rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall/Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***